# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

సోమవారం 24 జూన్ 2024

పేజీలు : 9


## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ ను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 23):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రజాసంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను ఆదేశించారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో జిల్లాలో చేపడుతున్న జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు.

# మహేశ్వరంలో... అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి



- ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఐటీ, టూరిజం, ఎడ్యుకేషన్, హెల్త్, ఎంటర్‌టైన్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ... 
- ఇలా సకలం సమకూర్చి అంతర్జాతీయ హబ్‌గా మార్చేందుకు మాస్టర్ ప్లాన్.!
- రెండు వేల ఎకరాల విస్తీర్ణంలో సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ కంపెనీల ఏర్పాటుకు కసరత్తు
- మొదటి విడతలో... జపాన్ కేటాయింపునకు లైన్‌క్లియర్
- లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు
- ఇప్పటికే శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు ఖరారైన మెట్రో ఫార్మాసిటీ వరకు కొనసాగింపు
- ప్రపంచ స్థాయికి అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ కేంద్రంగా మహేశ్వరం
- భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పద్ధతిలో ప్రత్యేక ప్యాకేజీలు




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 23) : ప్రస్తుత పరిస్థితుల్లో హైదరాబాద్ పేరు చెప్పగానే అందులో ప్రత్యేకంగా గుర్తుకు వచ్చే ప్రాంతం కోకపేట, మణికొండ, ఫైనాన్సియల్ జిల్లా... ఇక్కడ కొలువుదీరిన ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు తలమాణికంగా మారాయి. ఇప్పుడు అంతకు మించి మరో పట్టణాన్ని కూడా అభివృద్ధి చేసేపనిలో కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ మహా నగరానికి ఆనుకొని ఉన్న మహేశ్వరం నియోజకవర్గంలో అంతర్జాతీయ స్థాయి కంపెనీలను నెలకొల్పేం దుకు అవసరమైనంత భూమి అందుబాటులో ఉండడం ఇందుకు బలాన్ని చేకూ రుస్తుంది. 14000 వేల ఎకరాలకు పైబడి న ప్రభుత్వం భూమి అందుబాటులో ఉన్న విషయాన్ని గమనించిన ప్రభుత్వం ఈ నియోజకవర్గాన్ని మరో ప్రపంచ శ్రేణి పట్టణంగా తీర్చి దిద్దేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది.

**సకలం ఒక్కచోటే**

మహేశ్వరం కేంద్రంగా ఎలాంటి వివాదాలు లేని ప్రభుత్వం భూమి కోసం చేసి న సర్వేలో మొత్తం 14 వేల ఎకరాల భూమిలో ఎలాంటి సమస్యలేని భూమి 12 వేల ఎకరాల కు పైబడి ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఇందులోనే ఐటీ, టూరిజం, ఎడ్యుకేషన్, హెల్త్, ఎంటర్ టైన్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ కంపెనీల వంటి సకలం సమకూర్చి అంతర్జాతీయ హబ్‌గా మార్చేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తుందట ప్రభుత్వం. ఇందులో రెండు వేల ఎక రాల విస్తీర్ణం లో సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ కంపెనీల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. మొదటి విడతలో... జపాన్ కంపెనీకి వేయి ఎకరాలు కేటాయింపు నకు సైతం లైన్‌క్లియర్ అయిందని అధికార పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. తొలి విడతలో ఏర్పాటు చేయబోయే జపాన్ కంపెనీ ద్వారానే లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధి లభించనుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**సబ్-అర్బన్ జోన్‌లో అద్భుత అభివృద్ధికి మాస్టర్ ప్లాన్**

తెలంగాణ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించేందుకు యోచిస్తున్న ప్రభుత్వం అందుకు కసరత్తు కూడా ప్రారంభించిందట. ప్రస్తుతం ఉన్న నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి భాగాన్ని సర్బన్ ప్రాంతంగా... ఔటర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు ఉండే ప్రాంతాన్ని సబ్-అర్బన్‌గా, రీజినల్ రింగ్‌రోడ్డు వెలపల ఉండే ప్రాంతాన్ని రూరల్ జోన్లుగా విభజించి అభివృద్ధిని పరుగులు పెట్టించాలనే యోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందులో భాగంగానే... సబ్ అర్బన్ జోన్ పరిధిలోకి వచ్చే మహేశ్వరం నియోజక వర్గంలో అద్భుతమైన అభివృద్ధిని చేసేందుకు ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేస్తోందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది.

**ఫార్మా భూ బాధిత రైతులకు న్యాయం**

ఫార్మాసిటీ ఏర్పాటు పేరుతో గత ప్రభుత్వం రైతుల నుంచి తీసుకున్న భూముల విషయంలో తమకు అన్యాయం జరిగిందని వాపోతున్న భూ

మిగతా 2లో

## నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

★ నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా మెగా జాబ్ మేళా
★ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 30 వేల ఉద్యోగాలు కల్పించాం
★ ఇంకా లక్షా 70 వేల ఉద్యోగాల కల్పనకు కృషి
★ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 23) : నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పి.సునీత మహేందర్ రెడ్డి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి లతో కలిసి శాసన సభాపతి జ్యోతి ప్రజ్వలన గావించారు. మెగా జాబ్ మేళాలో 70 కంపెనీలలో 5000 ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయసు గల చదువురాని నిరుద్యోగుల నుండి మొదలుకొని పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యా అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు విచ్చేసిన అభ్యర్థుల ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ... నిరుద్యోగ యువత కు

మిగతా 2లో

## బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

- అక్రమ నిర్మాణాలకు రెడ్ కార్పెట్ వేస్తున్న అధికారులు
- చోద్యం చూస్తూ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న వైనం
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజా ప్రతినిధులు, టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమ నిర్మాణాలు పెచ్చు

మిగతా 2లో

# మహేశ్వరంలో... అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి...** బాధితులకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. క్షేత్రస్థాయిలో భూ బాధితుల అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంటూ... వారి డిమాండ్ మేరకు నష్టపరిహారం ఇచ్చే యోచనలో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

**డ్రగ్స్ రహిత కంపెనీ ఏర్పాటు**

ఫార్మాసిటీ ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం రైతుల నుంచి 19500 ఎకరాల భూమిని సేకరించింది. అయితే సుదీర్ఘ కాలంగా కొనసాగిన ఈ ప్రక్రియను పూర్తి చేయడంలో విఫలమైన అప్పటి సర్కారు... కేవలం 60 శాతం మంది రైతులకు మాత్రమే పరిహారం అందించ గల్గింది. ఇంకా ఇప్పటికీ పరిహారం తీసుకోని రైతులు ఫార్మా కంపెనీ మాకొద్దని పోరాటం చేస్తున్నారు. వారి డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత వరకు డ్రగ్స్ రహిత ఫార్మాను నెలకొల్పేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఫార్మా కంపెనీ కోసం సేకరించిన భూములను ఐటీ కపెంనీలు, వివిధ పరిశ్రమల కోసం ఉపయోగించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు అధికార పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు



**మొదటిపేజీ తరువాయి...** మీరిపోతున్నాయి. లెక్కకు మించి అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నా వాటిని అడ్డుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. కార్పోరేషన్‌లోని పలు ప్రధాన ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా నిర్మిమవుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధుల్లో చలనం మాత్రం కనిపించడం లేదు. ఇదేమంటే సమాధానం చెప్పి నాధుడే లేదు. వెరసి కార్పోరేషన్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే నాథుడు లేడని స్థానికులు భావిస్తున్నారు. కార్పోరేషన్ పరిధిలోని వెస్టండ్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా ఐదు అంతస్తుల బహుళ నిర్మాణం చేపడుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు మౌనంగా చోద్యం చూస్తున్నారు. నిర్మాణాలు చేస్తుంటే కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు దున్నపోతు మీద వాన కురిసిన చందంగా వ్యవహరిస్తున్నారు. చూద్దాంలే.. చేద్ధాంలే.. అంతే తప్ప వాటిని అడ్డుకోవడానికి మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రధానంగా సెల్లార్లు, సెట్‌బ్యాక్‌లు తీసుకున్న అంతస్తులకు మించి నిర్మాణాలను చేపట్టడం ఇలా ఎన్ని కంటికి కనిపించినా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఏమీ పట్టడం లేదు. అధికారులు మౌనంగా ఉండటం పట్ల ప్రజలు సైతం పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. అసలే కార్పోరేషన్‌నగర శివారు అభివృద్ధిలో దూసుకుపోతున్న తరుణంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలకు తావివ్వడం ఎంత వరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కార్పోరేషన్ పరిధిలో ఆదిలోనే తుంచి వేసి ఉంటే ఇంత వరకు వచ్చి ఉండేది కాదని మరికొంత మంది అంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలు వటవృక్షంలా పెరగడానికి ముందే ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు మేల్కొని అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలపైన అధికారులు చేతులు ఎత్తేశారా..?

కార్పోరేషన్ పరిధిలో అధికారులు అక్రమ నిర్మాణాలపై చేతులెత్తేశారా అనే సందేహం కలుగక మానదు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సింది పోయి వాటికి పూర్తి స్థాయిలో సహకరిస్తున్నట్లుగా అధికారులు వ్యవహరించడం ఏంటనే సందేహం కలుగుతుంది. ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్వాకం వల్ల కార్పోరేషన్‌లో అక్రమ నిర్మాణాలు మాత్రం విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని, వాటికి ఇప్పటికైనా అడ్డుకట్ట వేయాలని, లేకపోతే కార్పోరేషన్‌లో మరిన్ని అక్రమ నిర్మాణాలను పెంచే అవకాశాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులే కల్పించినట్లు అవుతుందని స్థానికులు వెల్లడిస్తున్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది




**మొదటిపేజీ తరువాయి...** ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 30 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఇంకా లక్షా 70 వేల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యువతలో వ్యక్తిగత నైపుణ్యతలో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధితో వృద్ధిలోకి వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో కడ (కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ) ద్వారా పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన పనులు చేయడంతో పాటు, 5 సంవత్సరాల్లో నిరుద్యోగ సమస్యను తీరుస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పి.సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ఎంతగానో దోదపడుతుందన్నారు. దేశానికి యువకులు వెన్నెముక లాంటి వారని, ఉద్యోగాలు లేవని చింతించకుండా వ్యవసాయ రంగాల్లో కూడా రాణించాలని ఆమె సూచించారు. పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... యువత విద్యతోపాటు తమలోని ప్రతిభను కూడా మెరుగుపరచుకోవాలన్నారు. మెగా జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగంలో చేరాలని, తమ గౌరవానికి, ప్రతిష్టకు ఇది మంచి అవకాశం అని ఆయన అన్నారు. యువత ఉద్యోగాలను పొంది తమ కుటుంబాలకు భరోసాగా ఉండాలని ఆయన తెలిపారు. సభానంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. మెగా జాబ్ మేళాలో ఉద్యోగుల ఎంపిక ప్రక్రియను నిర్వాహకులను సభాపతి అడిగి తెలుసుకున్నారు.మెగా జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లిగ్యా నాయక్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, టీజీ స్టెప్ మేనేజర్ వేణుగోపాల్ రావు, జెడ్పి సీఈవో సుదీర్, డివైఎస్ఓ హనుమంతరావు, వివిధ కంపనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బడిలో బందీ అవుతున్న బాల్యం

- ఇరుకు గదుల్లో వింత చదువులు
- మహనీయుల చరిత్రలు మరుగున పడేసి సినిమా హీరో హీరోయిన్ల గురించి బోధనలు
- ఫీజుల నియంత్రణ ప్రభుత్వ నిబంధనలు గాలికి అధిక పీసులు లోనికి
- యదేచ్ఛగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల యూనిఫామ్ విక్రయాలు
- అంతా నా ఇష్టం అంటూ సుమారు 15 సంవత్సరాలుగా మండల్ లో పాతుకుపోయిన ఎంఈఓ...
- ఇదంతా ఎంఈఓ డీఈవో కను సైగల్ లోనే జరుగుతున్నాయి అన్న ఆరోపణలు
- నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు ఎక్కడ
- ప్రభుత్వ పాఠశాలలో నిర్వీర్యం చేస్తున్నది విద్యాధికారులే....

మొయినాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 23) ః పాఠశాలలో హుషారుగా ఉల్లాసంగా బాల్యం నుండి విశాలవంతమైన పాఠశాలలో చదువుకోవాల్సిన చిన్నారి విద్యార్థుల భవిష్యత్ కార్పొరేట్ చదువుల పేరుతో ఇంగ్లీష్ మీడియం చదువుల పేరుతో విద్యార్థులను ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం ఇరుకు గదుల్లో బాల్యమంతా బంధి చేస్తుంది ప్రవేట్ పాఠశాలను నియంత్రయించాల్సిన విద్యాధికారులే పాఠశాలలను ప్రోత్సహిస్తున్నారు ప్రవేట్ పాఠశాలల్లో ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా క్రీడా ప్రాంగణాలు లేకపోయినా ఇంగ్లీష్ చదువులు అంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు ప్రభుత్వంలో ఉన్న ఉన్నతాధికారులే ప్రవేట్ పాఠశాల యజమానులతో కుమ్మక్కై ఎవరి అమాయకులైన విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని భారాన్ని మోపుతూ విద్య అంటేనే భారమైపోయిందన్న భయాన్ని ప్రభుత్వ విద్యాధికారులే కలిగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పుడు ప్రభుత్వం తీసుకొచ్చిన బడిబాట పేరుతో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు గ్రామాల్లో కార్యక్రమాలు చేపట్టారు కానీ అవి నవమాత్రమే కార్యక్రమాలు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ పాఠశాలలే అభివృద్ధి చెందాలంటే ముందు ప్రభుత్వంలో పనిచేస్తున్న మండల ఎంఈఓ డీఈవో ప్రైవేటు పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకొని పాఠశాలకు సౌకర్యాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా పాఠశాలలో నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకున్నప్పుడే ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం సాధ్యమవుతుందని తద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతం పెరుగుతుందని స్థానికులు అంటున్నారు వివరాల్లోకి వెళితే మొయినాబాద్ మండల్ లో 51. ప్రభుత్వ పాఠశాలలో ఉండగా వాటిలో ఉన్నత పాఠశాలలో 14. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 32. ప్రాథమిక పాఠశాలలో 5. ఎయి డెడ్ పాఠశాల 1.కస్తూర్బా పాఠశాల 1. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2. ఇవి ప్రభుత్వ పాఠశాలలో వీటిలో విద్యార్థులు సరిగా కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలను తీసేసే ఉద్దేశంలో ప్రభుత్వము ఉన్నట్టుగా సమాచారం ఇక ప్రైవేట్ పాఠశాలల వివరాల్లోకి వెళితే మొయినాబాద్ మండలంలో మొత్తం ప్రైవేట్ పాఠశాలలు 33. ఇందులో ఆరు ఇంటర్నేషనల్ స్కూల్‌ల పేరుతో కొనసాగుతున్నాయి



ఈ పాఠశాలల యాజమాన్యాలు వారి ఇష్టమొచ్చినంత ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాల విక్రయాలు స్కూలు యూనిఫామ్ విక్రయాలు జరుపుతుంటారు వీరికి ప్రభుత్వ నిబంధనలో అస్సలు పట్టవు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వంలో పని చేస్తున్న మంత్రుల పేరు చెప్తుంటారు ఇక వారి జోలికి మండల ఎంఈఓ గానీ డీఈఓ గానీ కన్నెత్తి చూడరు ఎందుకంటే ఈ కార్పొరేట్ పాఠశాలల నుండి ఎవరి వాటా వారికి అందుతాయన్న ఆరోపణలు ఉన్నాయి పాఠశాలలో విద్యార్థులకు మహనీయుల చరిత్రను చెప్పాల్సింది పోయి ఈ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సినిమా హీరోయిన్లను హీరోలను తీసుకొచ్చి పిల్లలకు ఉపయోగము లేని కార్యక్రమాలు చేయిస్తుంటారు ఇక ఎస్ఎస్సి పాఠ్య బోధనతో నడపబడుతున్న మిగతా 27 పాఠశాలల యాజమాన్యాల తీరు మరో విధంగా ఉంటుంది వీరికి ప్రభుత్వ నిబంధనలు అస్సలు ఉండవు ముఖ్యంగా పాఠశాల సొంత భవనము ఉండదు.

పాఠశాలలకు క్రీడా ప్రాంగణాలు ఉండవు మండల కేంద్రంలో ఏదో ఒక భవనం రెంటుకు తీసుకొని ఇరుకు గదుల్లో ఒక్క గదిలో సుమారు 30 40 మంది పిల్లలను పెట్టి వీళ్ళు పిల్లలకు విద్యాబోధన అందిస్తుంటారు వీరికి ప్రభుత్వం నిబంధనలు అస్సలు పట్టవు ఒక ప్రవేట్ పాఠశాల నడిపించాలంటే విశాలమైన గదులు విశాలమైన క్రీడా ప్రాంగణాలు విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు అందిస్తూ విద్యాశాఖ నిబంధనల ప్రకారం 25% విద్యా ర్థులకు ఉచిత విద్య అందించాలి లేదా సమాజంలో వెనకబడిన తరగతుల వారికి ఫీజులో రాయితీ అందించాలి ప్రభుత్వం నిర్ణ యించిన విధంగానే ఫీజులు వసూలు చేయాలి పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు గాని యూనిఫాంలో గానీ విక్రయించరాదు కానీ అవేమీ వీరు పట్టించుకోకుండా విచ్చలవిడిగా పాఠ్య పుస్తకాలు యూనిఫాంలో వ్యాపారం చేస్తుంటారు ఇవన్నీ తెలిసిన మండల విద్యాధికారి నోరు మెదపకుండా ఆ పాఠశాలల వైపు కనీసం కన్నెత్తి అయినా చూడకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్తుంటాడు ఎందుకంటే ప్రతి పాఠశాల నుండి అతనికి రావాల్సిన వాటా నేరుగా అతనికి చెందుతుందని అందుకని నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రైవేట్ పాఠశాలలపై దృష్టి సారించి బడిబాట కార్యక్రమం సాధకం కావాలంటే నిబంధనలు పాటించని ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలకు సౌకర్యాలు లేని పాఠశాలల అనుమతులను రద్దు చేసినట్లయితే ప్రభుత్వ పాఠశాలలో పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు చర్యలు చేపడతారా లేక పత్రికల్లో వచ్చిన వార్తలతో మాకేం సంబంధం అంటూ జిల్లా ఉన్నతాధికారులు కూడా మీనమేషాలు లెక్కిస్తారా చూడాలి మరి.

# నియోజకవర్గంలో కనిపించని ఎమ్మెల్యే మల్లారెడ్డి

● సైలెంట్ అయిపోయిన పార్టీ క్యాడర్ ● నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకం ● రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన టీడీపీ పైపా...లేక అధికార పార్టీ కాంగ్రెస్ వైపా...? ● మల్లారెడ్డి మౌనం... బీఆర్ఎస్ పార్టీ ఉనికి ప్రశ్నార్థకం...!



మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 23) :ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ కార్మిక శాఖ మంత్రి చామకురా మల్లారెడ్డికి చెందిన అత్యంత సన్నిహితులతో పాటు పార్టీ క్యాడర్ అంతా సైలెంట్ అయిపోయారు. గతంలో మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా గులాబీ జెండా రెపరెపలాడేది. ఇప్పుడు ఆ జెండా మచ్చుకైనా కనిపించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలలో కార్యకర్తలు లేక వెలవెలబోతున్నాయి. పదేళు హావ కొనసాగించిన ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో కనిపించకపోవడంతో ఆయనను నమ్ముకున్న ఆపార్టీ నాయకులు చేతికిలబడ్డారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తాం అనుకున్న బీఆర్ఎస్ కు ప్రజలు షాక్ ఇవ్వడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మేడ్చల్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. దీనికి తోడు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి దిగజారడంతో పార్టీ శ్రేణుల్లో నిరాశ మరింత నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్, మల్కాజిగిరి నియోజకవర్గాలలో బీఆర్ఎస్ పార్టీకి ఆశించిన ఫలితాలు వచ్చినప్పటికీ పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి ఆ పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. ప్రజలు ఇచ్చిన షాక్ కు బీఆర్ఎస్ నేతలు ఇంకా కోలుకోవడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. గ్రామాలలో సీసీ రోడ్లకి, గ్రామాలలోని దేవాలయాలఅభివృద్ధికి మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే ఛామకూర మల్లారెడ్డి తన సొంత నిధులతో ఖర్చు పెట్టి అభివృద్ధి చేసినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో దాని ప్రభావం ఏ మాత్రం కనిపించకపోవడంతో ఆ పార్టీ క్యాడర్ నిరాశకు గురైంది. మేడ్చల్ నియోజకవర్గంలో భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ప్రధాన పోటీ ఉన్న నేపథ్యంలో భవిష్యత్తులో బీఆర్ఎస్ పరిస్థితి ఏంటని సంబంధిత పార్టీ నాయకులే ప్రశ్నించుకోవడం ఆశ్చర్యంగా ఉందనే మాటలు వినిపిస్తున్నాయి.

మచ్చుకైనా కనిపించని ఎమ్మెల్యే మల్లారెడ్డి :

మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మచ్చుకైనా కనిపించడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఎమ్మెల్యే మల్లారెడ్డి పూర్తిగా సైలెంట్ అయిపోవడంతో పార్టీ క్యాడర్ కూడా సైలెంట్ అయిపోయిందని ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఓట్లేసి గెలిపించిన ప్రజలే అనుకోవడం విశేషం. పార్టీ క్యాడర్లో ఉత్సాహాన్ని నింపాల్సిన మల్లారెడ్డి పార్టీకి అంటి ముట్టనట్టుగా ఉండడంతో పార్టీ క్యాడర్ లో స్తబ్దత నెలకొంది. పార్లమెంటు ఎన్నికల్లో సైతం ఎమ్మెల్యే మల్లారెడ్డి చురుకుగా పాల్గొనకపోవడంతోనే ఒకింత పార్టీ మూడవ స్థానానికి చేరుకుందని స్థానిక నాయకులు గతంలో ఆరోపించారు. ఎన్నికలలో పార్టీ తరపున ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రచారంలో చురుకుగా పాల్గొనకపోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ మూడో స్థానానికి పడిపోవడంతో పార్టీ క్యాడర్ అంతా నైరాశ్యంలోకి వెళ్లిపోయింది. ఎన్నికల ఫలితాల అనంతరం మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి మొత్తం నియోజకవర్గంలో కనిపించడమే మానేశారు. మధ్యలో ఎమ్మెల్యే మల్లారెడ్డి అమెరికాకు వెళ్లడం అక్కడి నుంచి వచ్చినప్పటికీ కూడా నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎక్కడ కనిపించకపోవడంతో మేడ్చల్ లో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. దీనికి తోడు ఎమ్మెల్యే మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలో, తనను నమ్మి మొదట రాజకీయ ఓనమాలు నేర్పిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారంటూ ప్రతిరోజు వార్తా కథనాలు వస్తుండడంతో పార్టీ క్యాడర్ అయోమయానికి గురవుతుంది. ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సైతం ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ లోకి వస్తున్నాడంటూ ప్రచారం జరగడంతో ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్తున్నట్టు మరో వార్త మేడ్చల్ లో వైరల్ గా మారింది. మేడ్చల్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లీడర్లు ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి మల్లారెడ్డి అభిప్రాయాన్ని తెలుసుకున్నట్లు సమాచారం వినిపిస్తుంది. అయితే మల్లారెడ్డి మాత్రం బీఆర్ఎస్ పార్టీని విడిచేది లేదంటూ ఎమ్మెల్యే మల్లారెడ్డి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పార్టీ మారినప్పుడు ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీ వ్యవహారాలతో పాటు మేడ్చల్ నియోజకవర్గంలో ఎందుకు చురుకుగా పాల్గొనడం లేదని ఆ పార్టీకి చెందిన క్యాడరే ప్రశ్నిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీకి పెద్ద దిక్కు అయినా చామకూర మల్లారెడ్డి మౌనంగా ఉంటూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతున్నా మల్లారెడ్డి స్పందించకపోవడం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని క్యాడర్ వాపోతుంది.

## ఎల్ఒసి అందజేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్

● సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్



ఎల్ఒసి అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జూన్23):అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంట్వారం మండల కేంద్రానికి చెందిన కె.చంద్రయ్యకు చికిత్స నిమిత్తం (సిఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వారి కుమారునికి రూ.2,30,000 విలువ గల ఎల్ఓసిని రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులున్నారు.ధారూర్ మండల కేంద్రానికి చెందిన బి.ఆకాంక్షకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.1,00,000 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులున్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్న్యూస్ (జూన్ 23):దోమ మండల కేంద్రంలోని ఏస్.జి గార్డెన్స్ లో జరిగిన దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 23):మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక సాయి తేజ గార్డెన్ లో ఉత్సాహంగా నిర్వహించారు. 25 సంవత్సరాల అనంతరం కలుసుకున్న బాల్యమిత్రులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు సత్యనారాయణ, సుమీల, సాయి రెడ్డి, రామానందం, హరిశంకర్, వెంకటస్వామిని పూలమాల, శాలువాతో సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జడ్పీ చైర్ పర్సన్ సునీత రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 23) : సీఎం రేవంత్ రెడ్డిని ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో వికారాబాద్ జడ్పి చైర్ పర్సన్స్, మాల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జడ్పి చైర్ పర్సన్ తీగల అనితారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా సీఎం కు వారు పుష్పగుచ్ఛం అందించారు. భేటీలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు, మల్కాజిగిరి సమస్యలపై సీఎంతో నేతలు చర్చించారు.

## టీయుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడికి సన్మానం



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 23): ఈ నెల 19, 20వ తేదిల్లో ఖమ్మంలో జరిగిన టీయుడబ్ల్యూజే (ఐజేయు) 3వ రాష్ట్ర మహాసభల్లో కొడంగల్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ టి.పకీరప్పను యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకోవడంతో ఆదివారం రాత్రి కొడంగల్లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్గుప్త, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పూరి శేఖర్, నారాయణ, సి.వినోద్కుమార్, హకీమ్ బాల్రాజ్, నరేందర్, బిచ్చప్ప, శంకర్లింగం, బాలరంగచారి తదితరులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## చిర్యాల్లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



కీసర,మేజర్ న్యూస్:జన సంఘ నిర్మాత భారతీయ జనతా పార్టీకి మూల పురుషుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదానం సందర్భంగా చీర్యాల గ్రామంలో భాజపా నేతలు ఘన నివాళి సమర్పించారు. చిర్యాల్ గ్రామశాఖ భాజపా అధ్యక్షులు కోల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు చిందం నాగేశ్, బోడ శ్రీనివాస్ రావు, కోల బాల్ రాజ్ యాదవ్, ఏలూరు సత్యనారాయణ మాదిరాజు, బర్లపాటి ఆంజనేయులు, పొట్ట ఆంజనేయులు, కంచెమీది సుదర్శన్, కోల మహేందర్ యాదవ్, కె.కృష్ణా రెడ్డి జి.నవీన్ రెడ్డి, కుమార్, ఆంజనేయులు, బాల్ రాజ్, నాగార్జున, వంశి, నర్సింగ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## నాగారంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

కీసర,మేజర్ న్యూస్:నాగారం మున్సిపల్ పరిధిలోని రాజ్ సుఖ్ నగర్ కాలనీలో బిజెపి పార్టీ మూల పురుషుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ జరిగింది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి జరిగిన ఈ కార్యక్రమంలో భాజపా పార్టీ నేతలు, కాలనీ వాసులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి చెట్లని నాటారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బుద్ధవరం లక్ష్మీ, నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు వేణుగోపాల్, రవీందర్, జిల్లా కార్యదర్శి శ్యాం ప్రసాద్, నక్క కిషోర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మాడ్గుల విజయడైరీ పాలశీతలీకరణ కేంద్రానికి మహర్ధశ

- కొల్కులపల్లి పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు బొజ్జ సాయిరెడ్డి నూతన చైర్మన్‌గా ఎన్నిక
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.కె.ఆర్, జడ్‌పిటిసి జి.పి.ఆర్, కాంగ్రెస్ నేత ఎస్.కె.ఆర్‌లతో కలిసి మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే కసిరెడ్డిలను సత్కరించిన నూతన చైర్మన్ సాయిరెడ్డి
- విజయడైరీ మెయింటనెన్స్‌కు రావాల్సిన రూ.36లక్షల బకాయి నిధుల విడుదలకై మంత్రికి వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి నిధుల విడుదలకు విజయడైరీ ఎం.డి చిట్టెం లక్ష్మిరెడ్డితో మాట్లాడినట్లు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 23): మాడ్గుల విజయడైరీ పాలశీతలీకరణ కేంద్రానికి మహర్ధశ చేకూరనుంది. గత 8సంవత్సరాలుగా విజయడైరీ చైర్మన్‌గా వున్న జెల్ల యాదయ్యగౌడ్ గత వారం రోజుల కిందట రాజీనామా సమర్పించడంతో కొల్కులపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులైన బొజ్జ సాయిరెడ్డిని నూతన చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధని శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం విజయడైరీ నూతన చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తనకు విజయడైరీ చైర్మన్‌గా అవకాశం దక్కేందుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డిని సాయిరెడ్డి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు తనతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని కొండల్‌రెడ్డితో కలిసి మాడ్గుల విజయడైరీ నూతన చైర్మన్ పాలశీతలీకరణ కేంద్రం అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని, విజయడైరీ మెయింటనెన్స్‌కు రావాల్సిన 36లక్షల బకాయి నిధులను వెంటనే విడుదల చేసేలా చూడాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి జూపల్లి వెంటనే విజయడైరీ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టెం లక్ష్మిరెడ్డికి బకాయి నిధుల విడుదలపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన వారిలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

# బలిదాన్ దివస్ సందర్భంగా చెట్లను నాటిన బీజేపీ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 23): ఒకే దేశం ఒకే జెండా,ఒకే దేశం ఒకే ప్రధాని,ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఉండాలని, వాటిని సాధించే క్రమములో అఖండ భారతావని కోసం ఢిల్లీ నుంచి కాశ్మీర్ లో త్రివర్ణ పతాకం పతాకం ఎగరవేస్తామని కాశ్మీర్లో అడుగుపెట్టగానే అరెస్టు చేసి అక్కడి ప్రభుత్వం జైల్లో పెట్టడం జరిగిందని, అతనికి అన్న పానీయాలు కూడా ఇవ్వక చిత్ర హింసలు గురిచేసి జైల్లోనే అఖండ భారతం కోసం 1953 జూన్ 23న కాశ్మీర్ లో అసువులు బాసిన భారత మాత ముద్దు బిడ్డ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆదర్శ మహానీయునికి స్మరించుకుంటు ఈ సందర్భంగా బిజెపి మహేశ్వర మండల అధ్యక్షులు సిద్దోజు మాధవచారి ఆధ్వర్యంలో మహేశ్వర మండలంలో గల అమీర్‌పేట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కాసాని వెంకటేష్ గౌడ్, బిజెపి గిరిజన మోర్చా అధికార ప్రతినిధి దేశ్య నాయక్ ,జిల్లాకిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సిహెచ్ యాదయ్య, మండల ఉపాధ్యక్షులు మిద్దే చెన్నారెడ్డి ,అమీర్‌పేట్ గ్రామ బూత్ అధ్యక్షులు చిన్న బిక్షపతి, బుచ్చిబాబు , కంది శీను కృష్ణ గౌడ్, కొత్తపల్లి దయానంద్ గౌడ్, జి మాధవ్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కే నందీశ్వర్, శ్రీశైలం వినోద్ నాయక్ వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం : టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 23) : తెలంగాణ సర్కార్ రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం అని టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన దానిని హర్షిస్తూ ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ కూడలి లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం అన్నారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి సెక్రెటరీ కొత్త కుర్మ శివకుమార్, కౌన్సిలర్ లు కాకుమాను సునీల్, బొక్క రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ బీం రెడ్డి, జూల్ ఖాదర్, గుండ నరసింహ్మా, మీసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## -33ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 23) ః చేవెళ్ల మండలం ఆలూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరంలో కలిసి చదువుకున్న విద్యార్థులు 33సంవత్సరాల తర్వాత ఆదివారం న్యాలట గ్రామ శివారులోని ఓ ఫాంహౌస్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆనాడు చేసిన తీపి, మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. పూర్వ విద్యార్థి కందికొండ వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ....చేవెళ్ల మండలం ఆలూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 33సంవత్సరాల క్రితం తాము 10వ తరగతి చదివామని అప్పటి మధురస్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకుని ఆనందిస్తున్నామని, ఈ అపూర్వ కలయిక మరపురానిదని, ఇప్పటినుంచి మనం రంగాల్లో ఉన్న ప్రతి రోజు ఫోన్, వాట్సాఫ్ గ్రూప్‌లో మాట్లాడుకుందమని, మనలో ఎవరికి ఏ సమస్య వచ్చిన అందరం ఒక్కటై పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం విద్యాబుద్ధులు చెప్పిన గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందికొండ వెంకటేశ్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, టి.రాధ, టి.విజయలక్ష్మి, మరో 50మంది పూర్వ విద్యార్థులు ఉన్నారు.

# లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

★ రైస్ మిల్లర్స్ గుమస్త అసోసియేషన్ అద్యక్షులు సిద్దన్నగారి శ్రీకాంత్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 23) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని రైస్ మిల్లర్స్ గుమస్త అసోసియేషన్ అద్యక్షులు సిద్దన్నగారి శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఆదివారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు తప్పా.. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ అర్హులేనని తెలిపారు. ఏడాదికి రూ.22 చెల్లిస్తే చాలు అని అన్నారు. 18 నుండి 55 వయస్సు లోపు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులేనన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్‌లో ఇవ్వాలి. పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000 ఇన్సూరెన్స్, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 2లక్షలు వస్తాయన్నారు. ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొరికి వివాహ నజరానాగా రూ. 30,000 ఇస్తుందన్నారు. ప్రసవకానుకగా రెండు ప్రసవాలకు రూ. 30వేలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఒక సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50 శాతం వికలాంగులుగా ఉంటే రూ. 2.50లక్షలు , పూర్తిగా వికలాంగులుగా మారితే రూ. 5లక్షలు పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి రూ.110 చెల్లిస్తే, 5సంవత్సరాల వరకు చెల్లించనక్కర్లేదు. కావున అర్హులైన ప్రతి ఒక్కరూ లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నిరుపేదల ఇళ్ళ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 23) : మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని నిరుపేదల పూర్తి ఇండ్ల నిర్మాణం, అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వార నిరుపేద కుటుంబాల ఇళ్ళ నిర్మాణాలకు సహకారం అందజేయడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన అశ్వ బాల్రాజ్, నరసింహ ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, స్థానిక జడ్పిటిసి వెంకటేష్ , తన ట్రస్ట్ ద్వారా సిమెంట్, ఇప్పించడం జరిగింది. అశ్వ బాల్రాజ్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, సింగల్ విండో డైరెక్టర్ శేఖర్‌యాదవ్, మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్, దశరథం, వెంకటేష్ యాదవ్, ఈశ్వర్, యాదయ్య విఠల్, నరసింహ, మల్లేష్, శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రతికున్న వ్యక్తికి అంత్యక్రియలు

- మృతదేహం ఒకరిది.. అంత్యక్రియలు మరొకరివి.
- ఎల్లప్ప మరణించాడని అంత్యక్రియలు ప్రారంభించిన నవంద్గీ గ్రామస్తులు
- అంతలోనే గ్రామంలోకి ఎల్లప్ప రావడంతో ఆశ్చర్యానికి గురైన గ్రామస్తులు
- మృతిచెందిన వ్యక్తి ఎల్లప్ప కాదు.. మరో వ్యక్తిగా నిర్ధారణ
- నవంద్గీ గ్రామంలో వింత సంఘటన

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 23): ఓ వ్యక్తిని రైలు ఢీ కొట్టడంతో మృతిచెందాడు. మృతదేహాన్ని రైల్వే పోలీస్‌లు తీసుకెళ్లి అతని ఫోన్ నుండి వారి కుటుంబ సభ్యులకు ఫోన్ వచ్చింది. మీ యొక్క కుటుంబ సభ్యుడిని రైలు ఢీ కొట్టడంతో మృతి చెందాడని మృతదేహాన్ని తీసుకెళ్లాలని సమాచారం ఇచ్చారు.



ఎల్లప్ప

అంతలో ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు తీవ్ర నిరాశకు గురై జిల్లా కేంద్రంలో ఉన్న మృతదేహాన్ని తీసుకెళ్లారు. గ్రామస్తులందరు ఆ వ్యక్తి మృతి చెందడంతో శోకసంద్రంలో మునిగి కన్నిటి పర్యాంతమయ్యారు. స్థానికులు శవాన్ని పూడ్చడానికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని పాడె కూడా సిద్ధం చేసుకున్నారు. అంతలోనే ట్విస్ట్ జరిగింది. పూర్తి వివరాలలోకి వెళితే... వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం పరిధిలోని నవంద్గీ గ్రామానికి చెందిన పిట్టల ఎల్లప్ప తండ్రి ఆశప్ప రెండు రోజుల క్రితం కూలి పని కోసం తాండూరు అడ్డపైకి వెళ్ళాడు. అక్కడ పని ముగించుకొని మద్యం తాగి రైల్వే స్టేషన్‌లోనే నిద్రలోకి జారాడు. ఎల్లప్ప నిద్రిస్తున్న సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఎల్లప్ప దగ్గర ఉన్న ముబైల్ ఫోన్‌తో పాటు, డబ్బులు తీసుకొని పరారయ్యాడు. అదే రోజు చరవాణి ఎత్తుకెళ్లిన ఆ గుర్తు తెలియని వ్యక్తికి రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో వ్యక్తి నుజ్జు నుజ్జు అయ్యాడు. రైల్వే పోలీస్‌లు గమనించి ఆయన దగ్గర ఉన్న ముబైల్ ఫోన్‌లో ఉన్న నెంబర్లకి ఫోన్ చేసి ఇక్కడ మీ వ్యక్తి మృతి చెందాడని.. ఈ శవాన్ని తీసుకెళ్లి అంత క్రియాలు చేసుకోవాలని సమాచారం ఇచ్చారు. అది విన్న కుటుంబ సభ్యులు వికారాబాద్ జిల్లా రైల్వే పోలీస్ స్టేషన్ కి వెళ్లి జరగాల్సిన కార్యక్రమాలు అన్ని చేసుకొని శవాన్ని ధృవీకరించి అంతక్రియల కోసం గ్రామానికి తీసుకువెళ్లారు. గ్రామంలో ఇంటిదగ్గర అంత్యక్రిలకు అన్ని ఏర్పాట్లు కూడా పూర్తి అయ్యాయి. అంతలోని ఎల్లప్ప ట్విస్ట్ ఇచ్చాడు. బషీరాబాద్ మండల లోని పరిచయం ఉన్న వ్యక్తుల ఎల్లప్ప కనిపించాడు. అది చూసిన వ్యక్తి వెంటనే ఆ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఎల్లప్ప బతికే ఉన్నాడు అంతక్రియలు ఆపండి అంటూ ఫోన్ చేశాడు. ఒక్కసారిగా ఆ గ్రామంలో ఉన్న జనాలు కుటుంబ సభ్యులు ఆశ్చర్యానికి గురైనారు. గ్రామస్తులు ఎల్లప్పను విచారిస్తే అసలు విషయం చెప్పాడు. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే గ్రామస్తుల సహాయంతో తీసుకొచ్చిన శవాన్ని తిరిగి రైల్వే పోలీసులకు అప్పగించారు. ఈ వింత సంఘటనతో పలు గ్రామాల ప్రజలు ఆశ్చర్యానికి గురైనారు.

## జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



యాదయ్య గౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 23): దోమ మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ, గ్రంధాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్ ప్రమాదవశాత్తు కాలుకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదివారం వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, గుండాల్ రామచంద్ర రెడ్డి, మొగులయ్య గౌడ్, బంగ్లా వెంకటయ్య గౌడ్, మహమ్మద్ గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న తై బజార్ వేలం పాట

### మోమిన్ పేట్ పంచాయతీ కార్యదర్శి ఆర్ నర్సింలు



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (జూన్24): తైబజార్ వేలంపాటలో ఆసక్తిగలవారు పాల్గొనవచ్చునని మోమిన్ పేట్ పంచాయతీ కార్యదర్శి మరియు జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఆర్ నర్సింలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోమిన్ పేట్ మండల కేంద్రంలోని తై బజార్ 2024 జూన్ 26 నుండి 2025 మార్చి 31 వరకు ప్రతి శనివారం జరిగే కూరగాయల సంతాకు వేలంపాట ఈనెల 25న మంగళవారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన వేలంపాట వేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు నేడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 10,000 రూ. చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. వేలంపాటకు అర్హులైన వారు పాడిన డబ్బులలో సగం డబ్బులు అప్పుడే చెల్లించి మిగతా సగం డబ్బులను నెలలోపు చెల్లించాలన్నారు. వేలం పాటకు అర్హులైన వారు ప్రతి దుకాణానికి 20 రూపాయలు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు.

## కార్యకర్త కుటుంబానికి భరోసానిచ్చిన స్పీకర్ ప్రసాద్ కుమార్



కార్యకర్త కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూన్23): వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గంగారంకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త కీ.శే.నర్సింలు మరణించినరోజు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో ఆదివారం ఆయన వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి తానున్నానంటూ భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందించారు.ఆయన వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ద సుధాకర్ రెడ్డి,తదితరులున్నారు.

## బీసీల ముద్దుబిడ్డ (కురుమ) ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

- కురుమ సంఘం నేతలు డిమాండ్



కురుమ సంగం నేతలు సమావేశమైన దృశ్యం.

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 22): తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో కురుమ బీసీ ల ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్య కు క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వాలని తాండూరు నియోజకవర్గం కురుమ సంగం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నాడు ఒక సమావేశమై ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. కురుమ సామాజిక వర్గానికి చెందిన ఐలయ్య ను పెద్దపెద్ద నేతలు ఓడించడానికి ఎన్నో కుట్ర కుతంత్రాలు పన్నినా అత్యధిక మెజారిటీతో, ప్రజల అండతో గెలుపొందాడని వారు గుర్తుచేసారు. అదే మాదిరిగా కురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో కురుమ సంగం నేతలు జగదీష్, గౌడీ వెంకటేశం, మల్లేశం, శాంతు, నర్సింహులు, హనుమయ్యా,భీమయ్యా, నర్సింహులు, పూజారి పాండు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



అంత్యక్రియలకు ఆర్థిక సహయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 23): మర్పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో సోమని లక్మయ్య శనివారం రాత్రి మరణించాడు. గ్రామస్తుల ద్వారా అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి లక్మయ్య అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సేవ పతకాలు పొందిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి





సేవా పథకం పొందిన ఎస్ఐ హఫీజ్, ఏఎస్ఐ రాజశేఖర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూన్23): జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ (డిఎస్‌బి)నందు పని చేస్తున్న ఎస్ఐ అబ్దుల్ హాఫిజ్‌కి ఉత్తమ సేవ పతకం మరియు డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డిసిఆర్‌బి) లో పని చేస్తున్నా ఏఎస్ఐ ఎం.రాజశేఖర్‌లకు సేవ పతకంను ఇటీవల ప్రభుత్వం పతకాలు ప్రకటించడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. పతకాలు సాధించిన అధికారులకు జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి అభినందించారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

### బిఆర్ఎస్ యువనేత వెంకట్



విరాళం అందిస్తున్న వెంకట్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 23): ఆలయ నిర్మాణానికి కృషి చేస్తామని బిఆర్ఎస్ యువనేత వెంకట్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ అనుబంధ గ్రామమైన సక్రియ నాయక్ తండాలో నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గజ్జి కృష్ణయ్య, వడిత్య గణేష్, సక్రియనాయక్, చంద్ర నాయక్, హనుమంతు, శంకర్ నాయక్, తండావాసులు, పాల్గొనడం జరిగింది.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటం



▶ కార్మికుల ప్రయోజనమే ఏఐటీయూసీ కర్తవ్యం

▶ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య

షాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 23) : కార్మికుల ప్రయోజనమే ఏఐటిసి కర్తవ్యం అని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఏఐటీయూసీ నాయకులకు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ పారిశ్రామిక వాడలో ఏర్పాటుచేసిన ఏఐటీయూసీ నూతన జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాలమాకుల జంగయ్య మాట్లాడారు. షాబాద్ మండలంలో చాలా విస్తృతమైన పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని వేలాదిగా కార్మికులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాల నుండి వస్తున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆ కార్మికులకు అండగా నిలవాలని ఆయన అన్నారు. సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యాల దోపిడీకి వ్యతిరేకంగా ఏఐటియుసి పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ కంపెనీలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు కార్మిక చట్టాలను అమలు చేయకపోతే యాజమాన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

అంతర్ రాష్ట్రాల నుండి వస్తున్న కార్మికులకు చట్టబద్ధంగా 50% జీతాలు ఎక్కువ ఇవ్వాల్సి ఉన్న ఏ ఒక్క యాజమాన్యం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. కార్మికుల పొట్టలు కొట్టే పరిశ్రమ యాజమాన్యాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ షాబాద్ మండల కార్యదర్శి నారాయణ షాబాద్ సీపీఐ మండల కార్యదర్శి నక్కలి జంగయ్య రఘురాం మధు మహిళా సంఘం నాయకురాలు మంజుల రాములు జాంగిర్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి : జడ్పిటిసి బొక్క జంగారెడ్డి

కందుకూర్, మేజర్ న్యూస్ (జూన్ 23): రైతుల పక్షపాతి సిఎం రేవంత్ రెడ్డి అని జడ్పిటిసి బొక్క జంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రం బాగుండాలి అంటే రైతు బాగుండాలనే నినాదంతో రైతు రుణమాఫీ చేస్తాన్న హామీ మేరకు కందుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణాప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఎన్నికలలో ఇచ్చిన హామీ లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 31 కోట్లు ఋణ మాఫీ చేసినందుకుగాను కృతజ్ఞత్తగా ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు బొక్క జంగారెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ నాయక్, వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించిందని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలకు రు 31 వేల కోట్లు మాఫీ చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి తీసుకున్న సహాసేపేత నిర్ణయానికి స్వాగతిస్తున్నామని రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ మహమ్మద్ అఫ్జల్ బేగ్, జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ సులేమాన్,సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, అందుగుల సత్యనారాయణ,సరికొండ పాండు, సురసాని వీరారెడ్డి, గుండ్ర సుధాకర్ రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షులు ఎగ్గిడి జగదీశ్ ,కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, సరికొండ జగన్,కత్తుల వెంకటేష్,కుందూరి యుగేందర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్,వరికుప్పల బాబు, ఎడ్ల నర్సింహా ఎడ్ల కృష్ణ,మల్లగాళ్ల.విజయ్, నవీన్ గౌడ్,సభవత్ గణేష్ నాయక్,ఎగిరిశెట్టి నర్సింహా,గంగుల సురేందర్ రెడ్డి,మల్లగూడెం నర్సింహా, సూరసాని గోపాల్ రెడ్డి,మద్దెల శ్రీశైలం,రాములు నాయక్,గడేలా అనిల్,రాయకంటి సుభాష్,పాండు రంగా రెడ్డి,ఆల్వాల మల్లేష్, ప్రవీణ్ నాయక్, కత్తుల శ్రీశైలం, కత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అఖండ భారత దేశ స్ఫూర్తిని రగిలించిన జాతీయవాది శ్యామ్ ముఖర్జీ



★జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి

కందుకూరు, మేజర్ న్యూస్ (జూన్ 23): అఖండ భారత దేశ స్ఫూర్తిని గుండె గుండెలో రగిలించిన జాతీయవాది, జన సంఘ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి కొనియాడారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి, బలిదాన్ దినోత్సవ్ పురస్కరించుకొని ఆదివారం కందుకూరు మండల కేంద్రం మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ...కాశ్మీర్ భారతదేశంలో భాగమని ఎలుగెత్తి చాటిన నిజమైన దేశభక్తుడు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వ్యక్తి మహనీయుడు శ్యాం జీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు బొక్క మాధవరెడ్డి, జిల్లా నాయకులు తేరేటి లక్ష్మణ్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ కన్వీనర్ సాదా మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జిట్టా రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు నల్లబోలు నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమి రెడ్డి, సోమరాజు వెంకటేష్, దేశం సత్తిరెడ్డి, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించిన జెల్ల భరత్‌గౌడ్

★గౌడ సంఘం, బిసి నాయకులతో కలిసి భరత్‌గౌడ్‌ను సత్కరించిన డిసిసి ఉపాధ్యక్షులు వై.వి గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 23): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన రైతు జెల్ల యాదయ్యగౌడ్ కుమారుడు జెల్ల భరత్‌గౌడ్ హైద్రాబాద్ వెంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాలలో చదువుతూ ఐసెట్ అర్హతాపరీక్షలో రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించారు. ఈ మేరకు ఆదివారం బీసి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సురిగి దుర్గయ్యగౌడ్, కోనేటిపురం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు తదితరులతో కలిసి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌కమిటి ఉపాధ్యక్షులు , సుద్ధపల్లి తాజా మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ భరత్‌ను శాలువాతో సత్కరించి అభినందించినట్లు అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్ తెలిపారు. వ్యవసాయం చేసుకుంటూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్న రైతు యాదయ్యగౌడ్‌ను ఆయన అభినందించినట్లు జగన్‌గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి రెండవ ర్యాంక్ సాధించి సుద్ధపల్లి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన భరత్‌గౌడ్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నతసానానికి చేరుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

# చేవెళ్లలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 23) ః చేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, కేంద్ర మాజీ మంత్రి శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆర్టికల్ 370ని రద్దు చేయాలని, ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా నహి చలేగా అని పిలుపునిచ్చిన గొప్ప జాతీయవాధి శ్యాంప్రసాద్ ముఖర్జీ అని, దేశభక్తికి నిలువుటద్దంగా నిలిచిన స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రాసేనారెడ్డి, కుంచం శ్రీనివాస్, మచ్చేందర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గణేష్, నవీన్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, దామోదర్, వెంకట్, జయసింహారెడ్డి, కృష్ణమోహన్, వెంకటేష్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 23) : మండల పరిదిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన పోషమోని రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. రాములమ్మ మృతి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ బాదిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు యాదయ్య, శ్రీను, నాయకులు భాస్కర్, రమేష్,, నాగేష్,, వెంకటయ్య, ఆంజనేయులు, ఏలెయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటికి నిప్పంటించుకొని వ్యక్తి మృతి



ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకున్న వ్యక్తి ఫైల్ ఫోటో

మొయినాబాద్ మేజర్ న్యూస్ : ఒంటికి నిప్పంటించుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ గ్రామానికి చెందిన చేవెళ్ల కిరణ్ కుమార్ 40 సంవత్సరాలు తండ్రి బక్కప్ప వివరాల్లోకి వెళితే బక్కప్పకు నలుగురు కుమారులు అందులో పెద్ద కుమారుడికి వివాహం జరిగిన తర్వాత బక్కప్ప మరణించాడు మిగతా ముగ్గురి కుమారులకు ఇంకా వివాహం జరగలేదు. అయితే కిరణ్ కుమార్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 40 సంవత్సరాల వయసు వచ్చిన ఇంకా నాకు పెళ్లి కాలేదు అన్నా మనస్తాపంతో చాలా రోజులుగా కుమిలిపోతూ తాగుడుకు బానిస అయ్యాడు అటు పెళ్లి కాలేక ఇటు అరోగ్యం సహకరించ లేదన్న మనస్థాపంతో ఆదివారం మండల చౌరస్తాలోని వారి సొంత భూమిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని అక్కడికక్కడే మృతి చెందాడు విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చేవెళ్ల ఆసుపత్రికి తరలించారు పోస్టార్టం తర్వాత మృతదేహాన్ని కుటుంబుకులకు అప్పగించి కేసు నమోదు చేసి ఇట్టి విషయమై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కందుకూర్ నూతన సీఐగా కే సీతారాం



కందుకూర్, మేజర్ న్యూస్ (జూన్ 23): కందుకూరు నూతన సీఐగా కె. సీతారాం బదిలీపై వచ్చారు. మేరకు శనివారం సాయంత్రం ఎస్ హెచ్ ఓ గా రిపోర్ట్ చేశారు. ఇంతకు ముందు చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ గా బాధ్యతలు నిర్వర్తించారు. కందుకూరు సిఐగా బాధ్యతలు నిర్వర్తించినటువంటి ఎండి మక్బుల్ జానీ సైబర్ క్రైమ్ కు బదిలీ అయ్యారు.

# ప్రమాదకరంగా కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

**★పట్టించుకోని విద్యుత్తు అధికారులు**



మహేశ్వరం మేజర్ న్యూస్ (జూన్ 23): కంచె లేకుండా ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారాయి. రోడ్డు మార్జిన్‌లోనే ట్రాన్స్‌ఫార్మర్లను బిగించటంతో వాహన చోదకులు ఆదమరిచినపుడు ఢీకొట్టి ప్రమాదాలబారిన పడే పరిస్థితి ఉంది. ప్రమాదకరంగా కంచెలేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌రోడ్డు మార్జిన్‌లోనే ట్రాన్స్‌ఫార్మర్లను బిగించటంతో వాహన చోదకులు ఆదమరిచినపుడు ఢీకొట్టి ప్రమాదాలబారిన పడుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్లకు, విద్యుత్తు స్తంభాలకు అనేకచోట్ల చెట్ల తీగలు అల్లుకుని షార్ట్‌సర్క్యూట్‌కు కారణమవుతున్నాయి. మహేశ్వరం మండలం మన సానిపల్లి చౌరస్తా శంషాబాద్ కు వెళ్లే రహదారిలో కంచె లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. గాలి సోకినప్పుడల్లా షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు రేగుతున్నాయి. దీంతో కరెంట్ సరఫరాకు అంతరాయం కలగడంతోపాటు ఇళ్లలోని విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయి. సంబంధిత అధికారులు మాత్రం ఈసమస్య గురించి పట్టించుచకోవటం లేదు. గత కొంత కాలంగా ఈ సమస్యతో ?ల ప్రజలు నష్టపోతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు ఏర్పాటుచేసి స్తంభాలకు అల్లుకున్న చెట్ల తీగలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్ పట్టించుకోని విద్యుత్ అధికారులు

# డ్రైనేజి పనులను వెంటనే ఆపాలి

మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 23)ః పందెం వాగు నాలా ద్వారా మురుగు నీరు ప్రవహిస్తూ వెదజల్లుతున్న దుర్వాసన వలన ప్రజలు ఆనారోగ్య సమస్యలతో ప్రజలు భాదపడుతున్నారని ది సిటిజన్ కౌన్సిల్ సభ్యులు మణికొండ మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుడా కాలనీ, తనీషా నగర్‌లో 850 ప్లాట్లతో అంబియన్స్ కోర్టు యార్డు పెరుతో నెలకొంటున్న బహుళ అంతస్తుల నుండి వచ్చే మురుగు నీరు మరియు వర్షం నీరు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఆద్వర్యంలో షెక్‌పేట నాలాలోకి తరలించడానికి బదులు మణికొండ కౌన్సిల్ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ దగ్గర పందెం వాగులో కలపడానికి ప్రయత్నం చేస్తున్నారని, రాబోయే కాలంలో పందెం వాగు నాలా పరివాహాక ప్రాంతం, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురౌవుతున్నారని, ఈ విషయమై డైరెక్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ప్రస్తుత కమిషనర్ దివ్య, ఐ.ఎ.ఎస్‌ని ఎల్లవేళల ప్రజా సౌకర్యార్థం ముందుండే ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు తక్షణమే డ్రైనేజి పనులు నిలిపివేయాలని వినతి ప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారాం దూళిపాళ, ఉపాధ్యక్షులు అందెలక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్‌మహమ్మద్, కోశాధికారి దిలీప్‌కక్కడ్, సంయుక్త కార్యదర్శి ఉపేంద్రనాద్‌రెడ్డి, సభ్యులు సాగర్, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

**బీజేపీ రాష్ట్ర నాయకులు అంజన్‌కుమార్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 23) : శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పని చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అంజన్‌కుమార్ అన్నారు. ఆదివారం బీజేపీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు భిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితోనే పార్టీ పునాదులు నిర్మించుకున్నట్లు వివరించారు. ఆయన ఆశయానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ శ్రమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దుద్దాల లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మల్లేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు సుధాకర్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మెండే నాగేష్, కౌకుంట్ల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆల్లూరి జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి, సీనియర్ నాయకులు దొరల కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోవిందిగారి శివరాజ్, రాజ్‌కిరణ్, మల్లేష్, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయ పునర్నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

**★విరాళదాత ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు మేకం రాజు దంపతులను సత్కరించిన లయ నిర్వాహకులు**



నందిగామ, మేజర్‌న్యూస్ (జూన్ 23): నందిగామ మండల కేంద్రం సమీపంలో పున ః నిర్మతమవుతున్న అయ్యప్పస్వామి దేవాలయానికి బిఆర్‌ఎస్ నేత, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు, మేకగూడ మత్స్య ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి, రైతు విభాగం అధ్యక్షుడైన మేకం రాజు 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆదివారం తన సతీమణి మేకం మల్లీశ్వరి, కుటుంబసభ్యులతో కలిసి విరాళం నగదును ఆలయ నిర్వాహకులు, అయ్యప్ప గురుస్వామి గిరీష్‌నాయర్‌కు అందజేశారు. అనంతరం మేకం రాజు దంపతులను ఆలయ నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మేకం రాజు మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆలయ పునఃనిర్మాణంలో తనకు అవకాశం దక్కడం అధృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకం రాజు కుటుంబీకులు, స్థానిక నాయకులు, ఆలయ నిర్వాహకులు మేకం గ్రానీతిక్, సాయికుమార్, నరేష్, గోపాల్ యాదవ్, కుర్వ యాదయ్య, బంటారం సుదర్శన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మల్లన్న దేవాలయంలో మొక్కులు చెల్లించినమాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 23 ) మహారాష్ట్ర పూనే జిల్లాలోని కండోభ మల్లన్న దేవాలయాన్ని ఆదివారం ఉదయం ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి ఎంపీటీసీ సభ్యులు నిట్ట మంగమ్మ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నిట్ట నారాయణ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కండోభ మల్లన్న స్వామికి అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు, అతి పురాతన దేవాలయమైన మా కుల దైవాన్ని సందర్శించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు, ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని ప్రతి కుటుంబంలో ఆనందం నింపాలని ఆ మల్లన్న స్వామిని వేడుకున్నట్టు నారాయణ తెలిపారు, ఆయన వెంట కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలకు రూ.20కోట్ల నిధులను కేటాయించిన సి.ఎం.రేవంత్‌రెడ్డిని సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నేత కె. వేంకటేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో వైభవంగా నిర్వహించే బోనాల ఉత్స వాలకోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 20కోట్లను రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్‌రెడ్డి మంజూరు చేయడంపట్ల ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,లాల్ దర్వాజా మహంకాళి దేవాలయం మాజీ చైర్మన్ కె. వేంకటేష్ ప్రత్యేకంగా సి.ఎం. రేవంత్‌రెడ్డినికల్సి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. సి.ఎం.రేవంత్‌రెడ్డినికల్సి తమ విజ్ఞప్తి మేరకు బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ బోనాల ఉత్సవాల కమిటీకి చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,సభ్యులుగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్,డి. శ్రీధర్‌బాబు,రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,ఏమ్మెల్యే దానం నాగేందర్‌లను ఏర్పాటు చేసినందుకు సి.ఎం. రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# మండలంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన

## ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేరుస్తా



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూన్ 23 )ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం లో పలు సేవా కార్యక్రమంలో ముందున్న తాను ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేరుస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు ఆదివారం ఆమనగల్లు మండలంలోని విఠాయిపల్లి గ్రామంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు హనుమాన్ దేవాలయంలో రూ. 2,00,000/-(రెండు లక్షల) ఖర్చుతో పెయిటింగ్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆకుతోట పల్లి గ్రామ పంచాయతీలోని గౌరారం గ్రామానికి చెందిన నిట్ట పర్వతాలు అనే రైతుకు చెందిన ఆవులు ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో ఆయనను పరామర్శించి రూ. 25 వేల చెక్కులు అందజేశారు. దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాకరాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు కౌన్సిలర్ సుజాత రాములు, మాజీ మండల కాంగ్రెస‌పార్టీ పార్టీ అధ్యక్షుడు రాములు .జగదేశ్వరాచారీ,అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ గౌడ్, యువజన నాయకులు రఘువెందర్, మల్లయ్య, అభినవ్ రెడ్డి, కొండల్ రెడ్డి, రమేష్ నాయక్, రమేష్ గౌడ్, కొండల్ యాదవ్, రఘు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మేము మోనార్కులం మేము అనుమతి లేకున్న నిర్మిస్తాం

● కట్టల మాటున అక్రమ కట్టడాలు ● గుండ్లపోచంపల్లి పురపాలక సంఘంలో అక్రమ నిర్మాణాలు ● ముడుపుల కోసమే మౌనం ● పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు ● ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే ● పర్యవేక్షణ కరువు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 23) :గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని పలువురు కౌన్సిలర్ల ఇలాకాలో అక్రమ భవనాలు, అక్రమ గోడౌన్ లు యదేచ్ఛగా నిర్మిస్తున్నప్పటికి గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ అక్రమ భవనాలు, అక్రమ గోడౌన్ల నిర్మాణాలు నిర్మించడంతో బిల్డర్లు రెచ్చిపోయి పురపాలక సంఘం అనుమతి లేకపోయినప్పటికి ఐదు అంతస్థులకు పైగా భవనాలు నిర్మిస్తున్నారు. బిల్డర్లు తమ అమౌంట్ ను ప్రైవేటు వ్యక్తుల నుంచి ఇల్లుకి ఇంత నిర్మిస్తాం, ఇన్ని ఫీట్లకు ఇన్ని డబ్బులు అవుతాయి. పురపాలక సంఘం అనుమతితో పని లేదని బిల్డర్లు భవననిర్మాణ యజమానులను బుకాయించి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు సైతం తప్పడం లేదు. ముందుగా డబ్బులు తీసుకుని అక్రమ భవనాలు, అక్రమ గోడౌన్లు నిర్మిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం



పురపాలక సంఘం అనుమతి తీసుకున్న తర్వాతనే భవనాలు నిర్మించాలి. కానీ ఇవేమి లేకుండానే అక్రమ నిర్మాణదారులు ఇష్టానుసారంగా భారీ భవనాలను నిర్మిస్తున్నారు. అక్రమ భవనాలు నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని పురపాలక సంఘం అధికారులు హెచ్చరిస్తున్నప్పటికి బిల్డర్లు తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఇక చెల్లదు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో అనుమతి ప్రకారం ఇంటి నిర్మాణాలు చేపట్టకపోతే ఆ నిర్మా ణాలు నేలమట్టమే. గృహ నిర్మాణం అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో అనుమతి రాకుంటే వచ్చినట్లు భావించి ఇళ్లు నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలకడంతో పురపాలక శాఖకు వారిగా ప్రభుత్వాదాయానికి వారే దగ్గరుండి గండి కొట్టిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయినా వీరిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక

సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటే సవాలక్ష నిబంధనలు పెట్టే అధికారులు... బడా బాబుల అక్రమంగా భారీ భవనాలు నిర్మిస్తున్న సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని పలువురు గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు వాటి జోలికి వెళ్లాలంటే జంకుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జీ ప్లస్ 2 కి అనుమతులు తీసుకొని ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డుని సైతం ఆక్రమించుకొని సెల్లార్లను తవ్వి జీ ప్లస్ 4, జీ ప్లస్ 5 నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలను అరికట్టడంలో సంబంధిత శాఖ అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.



శాఖ పరిధిలో గృహ నిర్మాణ అనుమతులను టీఎస్ బీపాస్ ద్వారా తీసుకుని ఆ తర్వాత నిర్మాణాలను చేపట్టాలని చట్టం తెలుపుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అండదండలతో అవేమీ పట్టించుకోకుండా అనుమతులను తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. టీఎస్ బీపాస్ ద్వారా అనుమత్తి తీసుకోవాలంటే ప్లాటుకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉంటే సత్వరమే సంబంధిత అనుమతులు ఇస్తారు. ఆర్ అండ్ బీ అధికారులు స్థలాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేసి అన్ని సవ్యంగా ఉంటే పురపాలక శాఖ కమిషనర్ లాగిన్ కు పంపిస్తే సంబంధిత నిర్మాణానికి అనుమతి మంజూరు చేస్తారు. ఈ అనుమతి పొందిన మేరకే ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. అనుమతి ఒకటి పొంది ఇష్టానుసారంగా నిర్మించుకుంటే వాటిని కూల్చివేసేందుకు టాస్క్ ఫోర్స్ కమిటికి గత ప్రభుత్వం అధికారం ఇచ్చింది. అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం కాకుండా చట్టవిరుద్ధంగా ఇళ్ల నిర్మాణం జరిగితే మూడు రోజుల్లోనే ఆ ఇంటి నిర్మాణం కూల్చి వేసి నిర్మాణ ఆస్తి విలువలో 25 శాతం భవన నిర్మాణం యజమాని నుంచి సంబంధిత శాఖ వసూలు చేస్తారు. ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే నిషేధిత ఆస్తి జాబితాల్లో దాన్ని చేర్చి విద్యుత్, నల్లా కనెక్షన్ తో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర సేవలను నిలిపివేస్తారు. ఇళ్లను తనిఖీ చేసేందుకు వెళ్లినప్పుడు అనుమతులు అతిక్రమించి ఫోటోలు తీసి వీడియో రికార్డు చేసి పంచనామా చేస్తారు. కానీ ఇవేమీ పట్టించుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని అదనంగా రెండు, మూడంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. కౌన్సిలర్లతో పాటు బిల్డర్లు, అక్రమ భవన అంతస్తులు నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులను మచ్చిక చేసుకుని ఇష్టానుసారంగా అక్రమ భవనాలు నిర్మిస్తున్నారు. ఇప్పటికైన గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో చేపడుతున్న అక్రమ భవన నిర్మాణాలు, గోడౌన్ లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు పలువురు గుండ్లపోచంపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు

# పెన్షన్‌ల పెంపు ఇంకెప్పుడు

● 6 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంపు ఊసే ఎత్తని రాష్ట్ర ప్రభుత్వం ● పెన్షన్ పెంపు సాధన కోసం ఉద్యమానికి ఆసరా, చేయూత లబ్ధిదారులు సిద్ధం కావాలి ● ఎన్పిఆర్డి రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్య



సమావేశంలో మాట్లాడుతున్న అడివయ్య

వికారాబాద్, మేజర్న్యూస్ (జూన్ 23): 6 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు ఊసేఎత్తడం లేదని,పెన్షన్ పెంపు అమలు కోసం ఉద్యమానికి ఆసరా, చేయూత లబ్ధిదారులు సిద్ధం కావాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఎన్పిఆర్డి వికారాబాద్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 జనవరి నెల నుండే ఆసరా, చేయూత పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఎలాంటి స్పందన లేదని అన్నారు. పెరిగిన పెన్షన్స్ ఎప్పటినుండి వస్తాయోననీ ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నిరాశనే మిగులుతుందన్నారు. 2023 డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజపాలనలో పెన్షన్స్ కోసం సుమారు 24.84 లక్షల మంది కొత్తగా దరఖాస్తూ చేసుకున్నారని ప్రభుత్వం గతంలో ప్రకటించిందన్నారు. ప్రజపాలనలో దరఖాస్తూ చేసిన 24.84 లక్షల మంది 6 నెలల నుండి కొత్త పెన్షన్స్ కోసం ఎదురుచూస్తున్నరని తెలిపారు. ప్రతి నెల 5వ తేదీలోపు ఆసరా పెన్షన్స్ లబ్ధిదారులకు చెల్లించాలని ఉత్తర్వులు ఉన్నప్పటికీ, ప్రతి నెల చివరి వారంలో చెల్లించడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్స్ పెంచాలని లేని యెడల రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె దశరథ్, జిల్లా కార్యదర్శి ఆర్ శంకర్, కోశాధికారి కె సావిత్రమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు వడ్లమురహరి,నర్సిములు,గణేష్,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు మినిమం టై స్కేల్ ఇవ్వాలి

● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతి పత్రం
● మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు



సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఫిజికల్ డైరెక్టర్

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 23) :తెలంగాణ మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లకు మినిమం టైమ్స్ స్కేల్ ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డిలు అదివారం విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, గౌరవ అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వారి నివాసంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటి నుంచి జీవో నెం.254 ప్రకారం ఔట్ సోర్సింగ్ పద్దతిలో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నామని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లను మినిమం టైమ్స్ స్కేల్ ఇస్తున్నారు. అదేవిధంగా మన తెలంగాణలో కూడా ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు.

## పి ఈ టి అసిస్టెంట్, పీడీలుగా పదోన్నతి కల్పించండి

● ముఖ్యమంత్రిని కోరిన పి ఈ టి సంఘం నాయకులు



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 22): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్యమ ఉపాధ్యాయ నాయకులు గాల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, బాబయ్య, మహమ్మద్ సాబేర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్చం అందించారు. ఆదివారం అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రితో పీఈటీల ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు. చాలా సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తక్కువ హెూదాతో పాటు, తక్కువ జీతం తీసుకుంటూ నిత్యం అవమానాలు ఎదుర్కొని మానసికంగా ప్రశాంతతను కోల్పోయి, పేద విద్యార్థుల కోసం పనిచేస్తున్నామని తెలిపారు. పీఈటీలకు పదోన్నతులు బదిలీలు చేపట్టే కార్యక్రమాన్ని చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయులకు న్యాయం చేకూరేల చూడాలని ముఖ్యమంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీటి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో సత్తా చాటిన గిరిజన బిడ్డ



శంకర్పల్లి మేజర్ న్యూస్( జూన్ 23) జేఈఈ అడ్వాన్స్ లో ఓ గిరిజన బిడ్డ సత్తా చాటాడు. శంకర్పల్లి మండలం మోకిలా తండా కు చెందిన సభావత్ చందు నాయక్ జేఈఈ అడ్వాన్స్ లో ఇటీవల ప్రకటించిన ఫలితాలలో ఆల్ ఇండియా లో 407 ( ఎస్టి కేటగిరీలో) ర్యాంకు సాధించాడు. యూసఫ్ గూడా గురు కుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివాడు. కూకట్పల్లి నారాయణ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, 966 మార్కులు సాధించాడు. తండ్రి శంకర్ సెంట్రింగ్ పని చేస్తుండగా, తల్లి దేవి వ్యవసాయ కూలీ గా పనిచేస్తుంది. తమ బిడ్డకు మంచి ర్యాంకు రావడంతో ఆదివారం రోజున తమ సంతోషంతో స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. ఐఐటీలో సివిల్ ఇంజనీరింగ్ చేసి ఉన్నత స్థాయికి ఎదగడం తనదేమని సభావత చందు నాయక్ తెలిపాడు.

# కొద్దిపాటి వర్షానికే జలమయంగా మారిన అండర్‌పాస్ బ్రిడ్జీ

## ★వారం ముందు ప్రాంభించినా వారం గడువకముందే మూసివేత, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు







కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 23): 44వ జాతీయ రహదారిపై కొత్తూరు వై జంక్షన్ సమీపంలో గత వారం రోజుల కిందటే ప్రారంభించిన అండర్‌పాస్ బ్రిడ్జి వారం గడువకముందే మూసివేతకు గురైనట్లుగా ఇటీవల కురిసిన మోస్తారు వర్షానికి పూర్తిగా జలమయమై వాహనాల రాకపోకలు స్థంభించపోతున్నాయి. అధికారుల ప్రణాళికా లోపంతో కొద్దిపాటి వర్షానికే రాకపోకలు నిలిచిపోతున్న ఈ బ్రిడ్జి స్థానికులకు శాపంగా మారింద న్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## వర్షపు నీరు వెళ్లేలా మార్గం చేయండి

**★కొత్తూరు రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జీని సందర్శించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

వర్షాల కారణంగా అండర్‌పాస్ బ్రిడ్జీ కింద నీళ్లు నిలిచి ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తిక విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదివారం బ్రిడ్జీని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. వెంటనే సంబంధిత నేషనల్ హైవే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌తో మాట్లాడి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. రైల్వే అండర్ లో నీళ్ళు చేరటం వలన కొత్తూరు పట్టణానికి వచ్చే వారి రాకపోకలు తగ్గటం మూలంగా మా వ్యాపారాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.స్పందించిన ఆయన వాహనాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు చేపట్టడం జరుగుతుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్లా హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు వీరమౌని దేవేందర్ ముదిరాజ్, ఇందూరి శ్రీనివాస్, గోవిందు నాయక్, హసన్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్ : కుషాయిగూడ కుమ్మర సంఘం సభ్యులు ఆదివారం మల్కాజ్గిరిఎంపీ ఈటెల రాజేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య , ప్రధాన కార్యదర్శి టి నాదం, వైస్ ప్రెసిడెంట్. జనార్ధన్, శ్రీనివాస్ రమేష్ ఎన్ ప్రసాద్, శివప్రసాద్ లక్ష్మీప్రసాద్ సాయి కిరణ్ సాయికుమార్ ,కార్తీక్ సురేందర్ , మధు జై వర్ధన్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్‌లో ఘనంగా బలిదాన్ దివస్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భరతమాత వడిలో జన్మించిన గొప్ప జాతీయవాది డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని డివిజన్ అధ్యక్షులు కే నర్సింగ్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్లో ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనసంఘ్ ను స్థాపించడమే కాకుండా కాశ్మీర్ కు చెందిన 370 ఆర్టికల్ రద్దు కోసం తన తుది శ్వాస వరకు పోరాడాడని గుర్తు చేశారు. కొద్ది కాలమే బ్రతికిన ముఖర్జీ.. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు పి ప్రసాద్, నవీన్, శ్రీధర్ ,నరహరి, మాధవి, మనీలా, శాంతి, సుధాకర్, వెంకటేష్ ,రామస్వామి, నర్సింగ్ గౌడ్ ,గోపి ,శేఖర్ యాదవ్, నాగరాజు యాదవ్, రాజు గౌడ్, భాను తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో కులం పేరుతో దూషించిన అధికారి ఎం పద్మావతిని అరెస్టు చేయాలి

## ★జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సభ్యుల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయంలో దళిత అధికారిని కులం పేరుతో దూషించిన డిప్యూటీ సెక్రటరీ ఎం పద్మావతిని వెంటనే అరెస్టు చేయాలని జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సభ్యులు బత్తుల రాంపప్రాద్ ,ఎల్లేష్ మాదిగ లు మాట్లాడారు. మహనీయుడు అంబేద్కర్ పేరుతో ఉన్న సచివాలయంలోనే దళిత అధికారికి అవమానం జరిగిందని ఆవేదన చెందారు. ఆర్థిక శాఖ విభాగంలో జాయింట్ సెక్రటరీ హోదాలో ఉన్న దళిత మహిళ అధికారిని ని శాఖపరమైన చర్చలు జరిపే వాట్సాప్ గ్రూపులో డిప్యూటీ సెక్రటరీ హోదాలో ఉన్న ఎం పద్మావతి కులం పేరుతో దూషించడం హేయమైన చర్యగా వర్ణించారు. ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె రామకృాఎష్ణారావు నిర్లక్ష్య ధోరణితో ఈ సమస్య తారాస్థాయికి చేరిందని అన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లిన నిష్ఫలమైందని ఆవేదన చెందారు. సచివాలయంలోని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సహకారంతో రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ మరియు స్థానిక సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో దూషించిన అధికారినిపై ఫిర్యాదు చేశామన్నారు. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన అధికారులు, సెక్షన్ 504, ఐపిసి 3 (1), ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టం- 2016 క్రింద మే నెల 4న కేసు నమోదు చేశారన్నారు. కానీ ఏసీపి ఉద్దేశపూర్వక నిర్లక్ష్య కారణంగా బాధిత అధికారికి న్యాయం కరువైందని చెప్పారు. కనుక ఈ ఘటనపై పోలీస్ ఉన్నతా,దికారులు స్పందించి దూషించిన అధికారిని ఎం పద్మావతిని అరెస్టు చేసి బాధిత అధికారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారికి న్యాయం చేయాలంటూ పోస్టర్లను ప్రదర్శించారు.

## పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా దొడ్ల రామిరెడ్డి ఏకగ్రీవం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా దొడ్ల రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో డివిజన్ పరిధిలోని స్థానిక రెడ్డి సోదరులు ఏకగ్రీవంగా అదే ప్రాంతానికి చెందిన దొడ్ల రామ్ రెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎవరికి ఏ సమస్య తలెత్తినా తన వంతు కృాఎషి చేస్తానని అన్నారు. అదేవిధంగా సంక్షేమ సంఘంలో సభ్యులందరికీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎల్లవేళలా సహకరిస్తానని అన్నారు. సంఘం సభ్యుల సహకాంతో అన్ని విధాల అభివృాఎద్ధి చేసుకుందామని హామీ ఇచ్చారు. అనంతరం పాపి రెడ్డి నగర్ కన్వెస్టెండ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం ప్రతి కాలనీకి, అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి హైస్కూల్ స్థాయినుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి : వై.బాల్ శౌ రెడ్డి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః విద్యార్థి దశ నుంచే ప్రతి విద్యార్థి చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవల్సిన అవసరం ఎంతో ఉందని హైదరాబాద్ అర్చిడియోసిస్ వికార జనరల్ వై. బాల్ శౌ రెడ్డి అన్నారు. శనివారం అబిడ్స్ చిరాగ్‌అలీ లైన్‌లోగల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ఇన్విస్లేచర్ సెరమనీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బాల్ శౌ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ రేవరెండ్ బ్రదర్ షాజహాన్ ఆంటోని,ప్రాథమిక పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ బ్రదర్ జకాబ్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బాల్ శౌ రెడ్డి మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్థులు చదువులో తమ ప్రతిభను కనబర్చి,నేడు దేశ,విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలిచి,నగరం,దేశ ప్రతిష్టను పెంచడం ఎంతో అభినందనీయమన్నారు. ఇక్కడి పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు నాణ్యత కూడిన విద్యతోపాటు విద్యార్థుల్లో నాయకవత్వ లక్షణాలనుకూడ నేర్పించడంలో ఇక్కడి టీచర్లు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎస్..పి.ఎల్., బాయ్స్, అండ్ గర్ల్స్, ఎన్.సి.సి. క్లబ్ సెక్రెటరి, క్లాస్ లీడర్స్,హౌజ్ లీడర్లు,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ క్లబ్ లీడర్లుగా పలువురు విద్యార్థులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏన్.సి.సి. అధికారి బ్రిజ్‌మోహన్, ఫిజికల్ డైరెక్టర్ అజిత్ కుమార్,ఉపాధ్యాయులు సంపత్ కుమార్, రమేష్, శ్రీనివాస్,బాల్‌రెడ్డి,శ్రీధర్, పుణ్యవతి,దీప్తి జైస్వాల్ తోపాటు విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.